# కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు



కృష్ణనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్‌కు ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

- టికెట్ ఇస్తానని బండి సంజయ్ రూ. కోట్లు వసూలు చేసిండు
- 12 ఇండ్లు కట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గ్రామ పంచాయతీ భవనం మాత్రం కట్టలేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఇంటింటా ప్రచారం

కరీంనగర్ రూరల్, నవంబర్ 21: కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు భూమాఫియాలో భాగస్వాములని, వారి మాటలను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలోని గుంటూర్‌పల్లి, లక్ష్మీనగర్, కృష్ణనగర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు భారీ ర్యాలీగా తరలివచ్చి డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పార్టీ టికెట్ ఇస్తానని చెప్పి బండి సంజయ్ రూ. కోట్లు వసూలు చేశాడని ఆరోపించారు. అవినీతి సొమ్ముతో ఎమ్మెల్యే గెలిచేందుకు ప్రజల ముందుకు మళ్లీ వస్తున్నాడని, బీసీ బిడ్డ తుల ఉమ పోటీ చేసేందుకు సిద్ధం కాగా ఆమెకు వ్యతిరేకంగా నిలిచి, కోట్ల రూపాయలకు టికెట్ అమ్ముకున్నాడని ఆరోపించారు. సంజయ్ ఎన్నికలు వచ్చిన ప్రతీ సారి ఏదో ఒక డ్రామా ఆడి ఓట్లు దండుకోవాలని చూస్తాడని, ఆయన యాక్టింగ్‌లో నటుడు బ్రహ్మానందం, ప్రకాశ్‌రాజ్‌ను మించిపోయాడని ఎద్దేవా చేశాడు. భూ మాఫియాకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని, ఆయనకు సర్పంచ్‌గా అవకాశం ఇస్తే కబ్జాలు చేసిన వ్యక్తి ఎమ్మెల్యే అయితే మీ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తాడని అన్నారు. తాను వ్యాపారాలు చేసి డబ్బులు సంపాదిస్తే, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఏ వ్యాపారం చేసి కోట్ల రూపాయలు సంపాదించాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కబ్జాలతో బొమ్మకల్ గ్రామంలోని భూ రికార్డులు సీబీసీఐడీ వద్ద ఉండే దుస్థితి దాపురించిందని, 12 ఇండ్లు కట్టుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గ్రామ పంచాయతీ భవనం కట్టలేకపోయడని ఎద్దేవా చేశారు. ఎంపీగా బండి సంజయ్‌ని గెలిపిస్తే, ఒక్క రోజు కూడా గ్రామాలకు రాలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నాడని మహిళలు నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ వెంగళదాసు శ్రీనివాస్, ర్యాకం లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు ర్యాకం మోహన్, దాడి సుధాకర్, జగన్ పటేల్, తోట కిరణ్, శంకర్, చింత శ్రీనివాస్, కాల్వ మల్లేశం యాదవ్, సాధవేణి రవియాదవ్, పెద్ది రమేశ్, సుంకిశాల సంపత్‌రావు, మాసినేని మారుతి, కాల్వ అశోక్, నేరెళ్ల ఆంజనేయులు, తిరుపతి రెడ్డి, మహేందర్‌రెడ్డి, బాబు, మల్లయ్య, సంపత్, సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి గంగుల కమలాకర్



ప్రచారానికి తరలివచ్చిన గ్రామస్తులు

# దళితులందరికీ దళితబంధు

- అభివృద్ధిలో తెలంగాణ దేశానికే అగ్రగామిగా నిలిచింది
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- శంకరపట్నం మండలంలో ప్రచారం



కొత్తగట్టులో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు తిలకం దిద్దుతున్న మహిళ

శంకరపట్నం, నవంబర్ 21: ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, గెలిపిస్తే అర్హులందరికీ దళితబంధు పథకం ఇస్తామని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హామీ ఇచ్చారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు, గొల్లపల్లి, లింగాపూర్, చింతలపల్లి, గుడాటిపల్లి, మొలంగూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల సాయం అందిస్తామని పేర్కొన్నారు. హుజూరాబాద్ తరహాలోనే మానకొండూర్ నియోజకవర్గ దళితులకు సాయం చేస్తామని స్వయంగా సీఎం కేసీఆరే ప్రకటించారని గుర్తు చేశారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉనికిని చాటుకోవడం కోసమే దొంగ రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సంస్కారం లేకుండా మాట్లాడుతన్నాడని ప్రజలు చీత్కరించుకుంటున్నారనీ, అలాంటి నాయకుడికి ఓటు వేస్తే ప్రజలను ఎలా చూస్తాడో ఆలోచించాలని ఓటర్లను కోరారు. కరోనా సమయంలో కవ్వంపల్లి ఆచూకీ లేదని, ఇప్పుడు ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. కవ్వంపల్లి కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజల ఆశీస్సులతో తిరిగి మూడోసారి భారీ మెజార్టీతో తాను గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తమ సర్కారు ఎన్నికలు కాగానే మ్యానిఫెస్టోలో పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు మహిళలు బతుకమ్మలు, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచుల ఫోరం చైర్మన్ పల్లె సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం చైర్మన్ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మొకిరాల కిషన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, చైర్మన్ మలహర్‌రావు, మోరె అనూష, అంతం లత, ఎంపీటీసీ మయిన్, సీనియర్ నాయకులు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, మాడ రాజిరెడ్డి, శ్యాంరావు, రాజిరెడ్డి, శ్రీనివాస్, ఐలయ్య, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.



మామిడాలపల్లిలో ప్రచారానికి తరలివచ్చిన ప్రజలు

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



ఎలుబాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

- బీఆర్ఎస్‌తోనే రైతులకు భరోసా
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకటే
- ఈటల గెలిచి రెండేళ్లయినా తట్టెడు మట్టి పొయ్యలేదు
- సీఎం కేసీఆర్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు
- హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగిరేద్దాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, నవంబర్ 21: సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, ఇచ్చిన మాట ప్రకారం పంట రుణ మాఫీ చేయడం జరిగిందని, ఇంకా మాఫీ కాని రైతులు అధైర్యపడొద్దని తాను అండగా ఉంటానని బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని రామకృష్ణాపూర్, మామిడాలపల్లి, ఇప్పలపల్లి, ఎలుబాక, గంగారం, బొంతుపల్లి, కిష్టంపేట, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో మంగళవారం ఆయన తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు, కోలాటం కళాకారుల నృత్యాలు, మంగళ హారతులతో పాడి కౌశిక్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, పంట రుణమాఫీతో రైతుపక్షపాతిగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం మంది రైతులకు లక్షలోపు పంట రుణమాఫీ అయిందని, కాని వారు అధైర్యపడొద్దని, అవసరమైతే ఎన్నికల అనంతరం తన ఇంటికి వచ్చి కలవొచ్చని, పంటరుణ మాఫీ చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కల్లబొల్లి మాటలు చెప్పే వారిని నమ్మొద్దని, రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కటిక చీకటిలో మగ్గాల్సి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులను, పేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులను మరిచిపోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని, ఎన్నికల సమయంలో వచ్చే వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఏడు సార్లు గెలిచి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, బీజేపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో తట్టెడు మట్టి పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే రూ.వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మూడోసారి సీఎం కేసీఆర్ అవుతారని స్పష్టం చేశారు. హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పన సాధ్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే వాళ్లను నమ్మొద్దని, అభివృద్ధి చేస్తున్న పార్టీని ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఈటల రాజేందర్ నియోజకవర్గాన్ని విడిచి పెట్టి తిరుగుతున్నారని, మన మధ్యలో ఉంటూ పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, వైస్‌ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు వీరారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మ్యాకల సమ్మిరెడ్డి, బండ సుజాత-కిషన్‌రెడ్డి, కాంతారెడ్డి, పింగిలి కోమల్ రెడ్డి, చదువు లక్ష్మీమహేందర్‌రెడ్డి, బండారి ముత్తయ్య, దాసారపు సుజాత-లక్ష్మణ్, ఎంపీటీసీలు మూల రజిత-పుల్లారెడ్డి, చదువు స్వరూప-నర్సింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దరిపెల్లి రవీందర్, శ్రీనివాస్, భూమయ్య, నాయకులు ముదుగంటి శ్యాంసుందర్‌రెడ్డి, మధురెడ్డి, రాజ కొమురయ్య, దాసారపు శంకర్, ముత్యాల శంకర్, రాజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రభాకర్, జక్కు నారాయణ, జితేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచులు, సింగిల్‌విండో డైరెక్టర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**PROCLAMATION OF SALE**
**IN THE COURT OF HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**E.P.No. (92) of 2016**
**IN**
**O.S.No. (25) of 2014**

Between:-
Ettineni Srinivas S/o. Mallesham age: 35 years. Occu: business r/o. H.No. 3-6-36 Adarshnagar Karimnagar town.
...Decree holder/plaintiff.
AND
**1) Neelam Ravi S/o: Bhoomaiah age: 40 years. Occu: business r/o. H.No. 3-100 Ramadugu village and mandal of Karimnagar Dist.**
**2) Neelam Sunita w/o. Ravi age: 36 years. Occu: House hold r/o. H.No. 3-100 Ramadugu village and mandal of Karimnagar Dist.**
Judgment Debtors/Defendants.
Whereas in the above E.P. the decree holder above named applied for the sale of the property of J.drs/defendants above named fully described in the schedule hereto and order has been made for the sale of the property specified in the scheduled hereto and where as the 15-12-2023 has been fixed for sale of the said property before the Court of Hon'ble Addl. Senior Civil Judge Karimnagar and the interested person may participate in the auction on the 15th December, 2023 at 10.30 a.m.

**SCHEDULE**
**(Description of the property sought to be sold)**
R.C.C roof house along with open place over an area of 195 Sq.yards bearing Grampanchayath H.No.3-92 situate at Ramadugu village and mandal of Karimnagar Dist. bounded by North: C.C. road. South: House of Ragam Pochaiah. East: House of Neelam Bhumaiah. West: House of Neelam Perumaiah.

Sd/- **MD.KALEEM MOHIUDDIN** B.Com.,LL.B
**Adcvocate**
Office: Flat No.106, 1st Floor, M.M.Towers, Opp:Collectorate Complex, Mukarampura, Karimnagar
Res: H.No.6-2-241,Hussainipura, Karimnagar
Cell: 98490 72907